

# లేబరోళ్ళు

— ఉపద్రష్ట సాయి

'సౌమ్య' అపార్ట్‌మెంట్స్ రెండవ అంతస్తులోనుంచి చూస్తే 'మహానగరం నడిబొడ్డులోనే ఒక పల్లె కూడా వుందా!' అనిపిస్తుంది. ఆరు అంతస్తుల ఆ అపార్ట్‌మెంట్స్ వెనుకవైపు ప్రహారీ గోడను ఆనుకుని వుంది మునిపల్లి అనే లేబర్ కాలనీ. మొదట్లో అపార్ట్‌మెంట్స్ వున్న స్థలంలో కూడా మునిపల్లి విస్తరించి వుండేదనీ, తరువాత ఎన్నో గొడవలు రభసలు జరిగి కోర్టు తీర్పుద్వారా ఆ పల్లివాసులను ఖాళీ చేయించడం జరిగిందని అక్కడున్న కొందరు చెప్తుకునేవారు.

నేను సౌమ్య అపార్ట్‌మెంట్స్‌లో దిగి నెల రోజులే అయింది. మా వారిది బదిలీల ఉద్యోగం కనుక హైదరాబాద్ బ్రాంచి మద్రాసుకు బదిలీ చెయ్యటం మూలానా మద్రాసు వచ్చాం. వారు బ్యాంకికి వెళ్ళిన తరువాత అబ్బాయిని స్కూలుకు పంపించి ఒంటరిగా ఇంట్లో కూర్చుని ఏ పుస్తకమో చదవడం, లేక టి.వి. చూడడం చేసేదాన్ని. కొత్త వాతావరణం, కొత్త మనుషులు, పైగా వాది వేరే భాష, అయినా, అపార్ట్‌మెంట్స్‌లో కొందరు తెలుగువాళ్ళు కూడా వున్నారని తెలుసుకున్నాను కనుక కాస్త బోర్ కొట్టినప్పుడల్లా వాళ్ళింటికి వెళ్ళి బాతాఖానీ వేసేదాన్ని.

బదిలీల మీద తిరిగే వాళ్ళకి కొన్ని సమస్యలుంటాయి. కొత్త పనిమనిషిని వెతుక్కోవాలి. బడి పిల్లలు వుంటే వాళ్ళను స్కూలుకు దిగబెట్టడానికి కొత్త రిక్షా వెతుక్కోవాలి. ఇంట్లో వస్తువులు పాడైపోతే వాటిని బాగు చెయ్యడానికి కొత్త పనివాళ్ళను వెతుక్కోవాలి. ఇంకా గ్యాస్ డెలివరీ బాయిస్, పాలబూత్‌లో మనుషులు,

> వీళ్ళని ఇళ్ళలోకి చేర్చకండి, మనపని వరకే వుంచుకోవాలి. లేకపోతే ఇక్కడే తిష్టవేసేస్తారు. ఆ తరువాత అప్పులు, సొప్పులు అడుగుతారు. ఈ 'లేబర్స్'తో జాగ్రత్తగా వుండాలి

ఎలక్ట్రిసిటీ బిల్ కట్టడానికి బాయిస్ ఇలా అందరూ కొత్తవాళ్ళే. ఈ కొత్తవాళ్ళతో కొత్త జీవితం ప్రారంభమవుతుంది. కొత్త అనుభవాలు, అభిమానాలు, దురభిమానాలు మొదలవుతాయి.

ఆ అపార్ట్‌మెంట్స్‌లో దిగి నెల రోజులైనా ఇంకా నాకు పనిమనిషి దొరకలేదు.

"లేబర్ దొరకడం అంత సులభం కాదండీ! అలా దొరకినా వాళ్ళు పెట్టే కండిషన్లను మనం తట్టుకోలేముస్మీ" అంది శాంతాదేవి.

"నిజమే ననుకోండి! అయినా లేబర్ లేకుండా మనం చేసుకోలేముగా. కనుక వాళ్ళ కండిషన్లకు ఒప్పకోక తప్పదుగా" అన్నాను.

"అదీ నిజమేలెండి. మా పనిమనిషితో చెప్పాను. ఎవర్నైనా కుదిరిస్తానని చెప్పింది చూద్దాం" అని కాసింత ధైర్యం చెప్పింది శాంతాదేవి.

సాయంత్రం బాల్కనీలో నిల్చుని మునిపల్లి కాలనీ కేసి చూస్తూ నిలబడ్డాను. 'లేబర్ కాలనీ' అనీ చులకనగా అంటూ వుంటారు గానీ నా కెందుకో ఆ కాలనీ అందరూ అనుకుంటున్నంత ఏవగింపు కలిగించేలా లేదు. చాలా మంది స్త్రీలు వాళ్ళ గుడిసెల ముందున్న చెత్తా చెదారాలను ఊడ్చి శుభ్రం చేసుకుంటున్నారు. కొందరు బాల్చీలతో గుమ్మాల ముందు నీళ్ళు చల్లి ముగ్గులు వేసుకుంటున్నారు. రోడ్డుమీదే నులక మంచాలు వేసుకుని వృద్ధులు విశ్రాంతి తీసుకుంటున్నారు. అక్కడక్కడా మునగ చెట్లు, వాటికి కొందరు నీళ్ళు పోస్తున్నారు. ఆ చెట్లనిండా తెల్లగా అందంగా కనిపించే వువ్వులతో బాటు పొడవాటి కాయలు కూడా గుత్తులు గుత్తులుగా వేలాడుతున్నాయి. అక్కడక్కడా గేదెలు... పాలు పిండుతున్న స్త్రీలు... అదొక వింత లోకం. అలా ఎంతసేపు చూస్తూ నిల్చున్నానో నాకే తెలీదు.

లేచి బాత్‌రూంలోకి కుళాయి తిప్పి చూశాను. నీళ్ళు రాలేదు. రెండ్రోజుల నుంచి నీటి ధార తగ్గింది. బహుశా ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీళ్ళు తక్కువగా ఉన్నాయేమో అనుకున్నాను. కానీ, ఇప్పుడు బొత్తిగా రావడం లేదు. ట్యాంక్ మధ్యాహ్నమే నింపడమైంది. మరి వ్పుడెలా అని ఆశ్చర్యపడుతూ నిల్చున్నాను. క్రోటన్స్ నీళ్ళు లేకపోతే ఎండిపోతాయి. ఎందుకైనా మంచిది ఆ శాంతాదేవి గారింటికి వెళ్ళి విషయం చెబుదామనుకుని కదిలాను.

"ఓస్. అంతేగా! మీరేం భయపడకండి. మా పనిమనిషితో చెప్పి ఆ వడివేలును పంపించమంటాను. మునెమ్మకు వాడు చుట్టం కూడా" అంది శాంతాదేవి.

"అతను ప్లంబరా" అడిగాన్నేను.

"అలాటిలాంటి ప్లంబర్ కాదు స్మీ– మంచి పనివాడు. వాడు చెయ్యి తగిలితే చాలు నీళ్ళ సమస్య వుండదు. మా ఇంట్లో ప్లంబర్ అంతా వడివేలు చేసిందే. నో ప్రాబ్లమ్స్" అని గర్వంగా చెప్పింది శాంతాదేవి.

"అయితే వెంటనే అతన్నెలాగైనా పంపించమనండి. చుక్క నీళ్ళు లేదు" అన్నాను.

"కంగారు పడకండి. మునెమ్మ ఇప్పుడు వస్తుంది. రాగానే అతన్ని పిల్చుకు రమ్మంటాను. మరీ అంత ప్రాబ్లమ్‌గా వుంటే, దాన్తో చెప్పి మీ బాత్రూంలలో నీళ్ళు నింపమంటాను" అని కాస్త ధైర్యం చెప్పింది శాంతాదేవి.

ఆ రాత్రి నీటి సమస్య తీరలేదు. శాంతాదేవి గారింట్లో నుంచి పది బాల్చీల నీళ్ళు తెచ్చి మా బాత్‌రూంలో సిమెంట్ ట్యాంక్, బాల్చీలలో పోసింది మునెమ్మ. దాంతో పొద్దున స్నానాలు ముగించాము. మా వారు ఆఫీసుకు, బాబు బడికి వెళ్ళిం తర్వాత సుమారు పది గంటల వేళప్పుడు కాలింగ్ బెల్ మోగింది. తలుపు తెరవగానే ఎదురుగుండా కాకీ నిక్కరు, గళ్ళ చొక్కా తొడుక్కుని ఒక వ్యక్తి, అతని ప్రక్కనే మునెమ్మ నిలబడున్నారు. నన్నుచూసి మునెమ్మ చిరునవ్వు నవ్వి "ఈడేనమ్మా! వడివేలు– మీ కుళాయిలో నీళ్ళు రావటం లేదంటగా– కాస్త సూపండి– సూసి సరిసేత్తాడు. శాంతమ్మ అంపింది" అని చక చకా చెప్పింది.

"రండి!" అని వాళ్ళిద్దరినీ మా బాత్‌రూంలోకి తీసుకువెళ్ళి సమస్యను వివరంగా చెప్పాను. వడివేలు కుళాయి తిప్పి చూశాడు. షవర్ కనెక్షన్ చూశాడు. తర్వాత నీటి గొట్టాలు ఎక్కడినుంచి వస్తున్నాయో చూశాడు. తరువాత తనతో తెచ్చుకున్న కాకీ కలర్ సంచీలో నుంచి సామాన్లు బయటికి తీశాడు. అక్కడే నిలబడిన నాకేసి చూసి–

"అమ్మా! మీరెల్లి మీ పని చూసుకోండమ్మా. ఈడికి కావలసినవి నేనందిస్తాను" అంది మునెమ్మ.

నేను వంటగదిలోకి వెళ్ళిపోయాను. ఇంచుమించు అరగంట తర్వాత మునెమ్మ నన్ను పిల్చింది.

"చూడండమ్మా! నీళ్ళు జలపాతమల్లే వస్తున్నాయి. గొట్టాలనిండా గలీజు చేరిపోయినాదమ్మా. అంతా శుభ్రం చేసిండు". అని షవర్ కూడా తిప్పి చూపించింది. నా మొహం సంతోషంతో కళకళలాడిపోయింది. నా సమస్య తీరిపోయింది. వడివేలు పరికరాలని సర్దుకుని బయటికి వచ్చి నిలబడ్డాడు.

"ఎంతివ్వాలి మునెమ్మా" అడిగాను, మునెమ్మ కళ్ళలోకి చూస్తూ.

"పాతిక రూపాయలివ్వండమ్మా" అంది మునెమ్మ.

వడివేలు మాట్లాడలేదు. నేను పాతిక రూపాయలు తెచ్చి మునెమ్మ చేతికిచ్చాను. మునెమ్మ నా ఎదుటే వడివేలుకి ఇచ్చేసింది. వడివేలు చేతులు జోడించి దణ్ణం పెడుతూ వెనక్కు తిరిగి మెట్లు దిగుతున్నాడు. అంతవరకు వడివేలు నాతోగానీ, మునెమ్మతోగానీ ఒక్కమాట కూడా ఆడలేదు.

"ఏం...మునెమ్మా ఈ ప్లంబరు ఎవరితోనూ మాట్లాడడా" అడిగాను.

"అదు మూగవాడమ్మా–అయినా మంచి పనివాడు. మీకు మరి ప్రాబ్లముండదమ్మా" అంటున్న మునెమ్మ మాటలు నాకు వినిపించలేదు.

"పాపం...వడివేలు" అనుకున్నాను. తరువాత మునెమ్మ చేతికి ఐదురూపాయలివ్వబోయాను.

"ఇది దేనికమ్మా. నేనేమన్నా పన్సేసేనా పాడా. వద్దమ్మా. పాపం మూగవాడు కదా ఏదన్నా కావాలంటే అడగలేడని ప్రక్కనే నిలబడి సాయం

చేసినావంతే. వద్దమ్మా డబ్బు" అంది మునెమ్మ.

బలవంతం చేసి ఆ ఐదురూపాయలూ దానికిచ్చేసరికి తలప్రాణం తోకకు వచ్చింది.

మర్నాడు శాంతాదేవి అడిగింది "ఎంతిచ్చారని". చెప్పాను.

"అవ్వ! ఈ చిన్న పనికి పాతిక తీసుకున్నాడా? ఈ మూగ వెధవకి మరీ ఆశ పెరిగిపోయింది డబ్బుమీద. ఈ 'లేబర్స్' అంతేనండి. కడుపు కింత గంజి లేకపోయినా ఆశమాత్రం మనల్ని మింగేసే అంతుంటుంది. మీరు పదిహేనే ఇచ్చుండాల్సింది" అంది శాంతాదేవి.

"పోనిద్దురూ. మన పని అయింది కదా. ఈ రోజుల్లో మంచి పనివాళ్ళు దొరకడం చాలా కష్టం. అందునా పాపం మూగవాడు. కష్టపడి పనిచేసి సంపాగిస్తున్నాడు" అని అంటుండగా ముద్దుగా బొద్దుగా వున్న ఒక పామేరియన్ కుక్క నా దగ్గరికి వచ్చింది. దానికేసి చూస్తున్న నాతో "నిన్ననే కొన్నానండీ. పన్నెండొందలైంది. అందంగా వుందని మావారన్నారు." అంటూ ఎదురుగుండా టీపాయ్ మీది పెద్ద బిస్కట్ ప్యాకెట్ తీసి రెండు బిస్కట్స్ కుక్కకు వేస్తూ " ఈ బిస్కట్ ప్యాకెట్ వందరూపాయలండీ" అంది శాంతాదేవి.

"అలాగా..." అన్న నాకెందుకో ఇందాక ఆవిడ వడివేలుని "వాడికి ఆశ ఎక్కువ అనీ... తిండి లేకున్నా బతుకుతారనీ..." అన్న మాటలు కాస్త అసహ్యంగా వినిపించాయి. వాళ్ళు 'లేబర్స్'ట. అయినా వాళ్ళు వృత్తిచేసి కూలీ అడిగితే వాళ్ళకు తిట్లు. ఈవిడకి కుక్క లేదని ఎవరు ఏడిచారు. దానికి పదిరోజుల కొకసారి వందరూపాయలు బిస్కట్లకోసం పెట్టడానికి మనసు వచ్చే ఈవిడకి పడిన కష్టానికి కూలీ అడిగితే కోపం ఎందుకు వస్తుంది" ఆలోచిస్తూ నా ఫ్లాట్‌కి వచ్చేశాను.

మరో రెండు రోజులు తర్వాత మా హాల్లో ట్యూబ్‌లైటు వెలగడంలేదు. ఏం చెయ్యాలో తెలియక మునెమ్మతో చెప్పాను.

"దాన్దేముందమ్మా- మన సుందరంతో చెప్తాను. వాడైతే పదినిమిషాల్లో సరిచేసేస్తాడు." అని ధైర్యం చెప్పింది మునెమ్మ.

చెప్పినట్లుగానే సాయంత్రం సుందరాన్ని తీసుకువచ్చింది మునెమ్మ. అతను కూడా వడివేలు లాగానే కాకీ నిక్కరు గళ్ళచొక్కా తొడుక్కున్నాడు. రాగానే పనిలోకి దిగాడు. పదినిమిషాల్లో పని పూర్తిచేశాడు. లైటు వెలిగింది.

"ఏమీ లేదమ్మా. వైర్లు లూజుగా వున్నాయి. గొట్టాలు గోడలోకి వున్నాయి కదా. కాస్త సరిచేశాను. స్టార్టర్, చోక్ బాగానే వున్నాయి" అన్నాడు.

మునెమ్మతో 'ఎంతివ్వాలి' అని అడిగాను.

'ఐదు రూపాయలివ్వండి చాలు' అన్నాడు సుందరం.

నా సమస్య తీరిపోయింది.

ఆ సాయంత్రం మళ్ళీ బాల్కనీలోంచి నిల్చుని చూస్తున్న నాకు సుందరం తన కూతురితో ఆడుకోవడం కనిపించింది. ఆ పాపకు ఒక ఐస్‌ఫ్రూట్ కొనిచ్చి తమ చూస్తున్నాడు. పొద్దున్న పనిచేసి తీసికెళ్ళిన ఆ అయిదు రూపాయిలలో ఒక రూపాయో, అర్ధరూపాయో తన కూతురికోసం ఖర్చుపెట్టి చూసి ఆనందిస్తున్నాడు. సుందరం కూడా వడివేలులా మంచివాడిలాగానే కనిపించాడు.

మునిపల్లి కాలనీలోని మనుషులు మన ఇళ్ళలో నిత్యావసరాలకు వాడుకునే వస్తువులను బాగుచేయడం తెలిసినవాళ్ళు. వాళ్ళకు భార్యలు, పిల్లలు, తోబుట్టువులు, అమ్మ, నాన్నలు వున్నారు. తల్లికి ఒక గిన్నెలో అన్నం పెట్టి తెచ్చి తినమని చెప్పే కొడుకులు అప్పుడప్పుడూ కనిపిస్తుంటారు. వాళ్ళ గుమ్మాలలోకి వచ్చిన కుక్కలకు కూడా అంత అన్నమో బిస్కట్టో పెట్టి చూసి ఆనందిస్తుంటారు. వాళ్ళ జీవితాలను మిగతావాళ్ళు విమర్శించేలా వాళ్ళు జీవించడంలేదు.

అలవాట్లు వాళ్ళకి మాత్రమే పరిమితంకాదు. అపరిశుభ్రత ఎక్కడ వున్నా అది కూడా ఆ కాలనీకి మాత్రమే కాదు. అందమైన అపార్ట్‌మెంట్స్‌లో కూడా అపరిశుభ్రత తాండవమాడుతుంది.

మరోవారం పదిరోజులు ఏ సమస్య లేకుండా సాఫీగా గడిచిపోయింది.

మునెమ్మ సహకారంతో ఒక పనిమనిషి కూడా కుదిరింది. మా వారికి మాత్రం ఆఫీసు తప్ప మరో ప్రపంచం తెలియదు. రాత్రిళ్ళు కూడా ఆలస్యంగా వస్తుంటారు. నేను ఇంట్లో వంటరిగా వుండేదాన్ని బాబుతో.

కానీ మెల్లమెల్లగా కొన్నిరోజులు గడిచాక పద్మావతి నాతోనే చీకటి పడిం తర్వాత కూడా వుండేది. బాబును ఆడించేది. టి.వి. చూసేది- ఇంకా ఏవైనా పనులుంటే చేసేది. నేను కూడా పద్మావతిని మా ఇంట్లో ఒక మనిషిలా చూసుకునేదాన్ని.

ఒకరోజు రాత్రి సుమారు ఎనిమిది గంటల ప్రాంతంలో శాంతాదేవి వీడియో క్యాసెట్టు కోసం మా ఇంటికి వచ్చినపుడు గోడవారగా కూర్చుని టి.వి. చూస్తున్న పద్మావతి(ని) చూసింది.

"ఇదేంటీ- ఇక్కడుంది. ఇంకా ఇంటికి పోలేదా?" అడిగింది శాంతాదేవి.

'ఏదో నేను ఒక్కతెనే వున్నాను కదా అని కాస్త తోడుగా కూర్చుంది లెండి" అన్నాను.

తర్వాత ఐదునిమిషాలయ్యాక నన్ను బెడ్‌రూంలోకి పిల్చి "వీళ్ళని ఇళ్ళలోకి చేర్చకండి. మనపని ఎంత వరకో అంతవరకే వాళ్ళను వుంచుకోవాలి. లేకపోతే ఇక్కడే తిష్ఠ వేసేస్తారు. ఆ తరువాత అప్పలు సొప్పలు అడుగుతారు. ఈ 'లేబర్స్'తో జాగ్రత్తగా వుండాలి" అని ఉపన్యాస ధోరణిలో చెప్పింది శాంతాదేవి.

నా కెందుకో ఆమె మాటలు నచ్చలేదు-

పాపం. తన మానాన తను వారగా కూర్చుని టి.వి. చూస్తున్నది పద్మావతి. లేకపోతే ఏదైనా చిన్న చిన్న పనులు చేసి పెడుతుంది. పద్మావతి భర్త ఏడాది క్రితం ప్రక్కనే వున్న శాంతి అపార్ట్‌మెంట్స్‌లో పనిచేస్తూ రెండవ అంతస్తు మీది నుంచి క్రింద పడి చనిపోయాడు. అతని యజమాని పద్మావతికి వెయ్యి రూపాయి

**"డబ్బున్న వాళ్ళు యజమానులూ కారు, లేనివాళ్ళు బీదవాళ్ళూ కారు. వాళ్ళు చేసేది చిన్నపనులయినా వాళ్ళు చిన్నవాళ్ళుకారు. ఈ ప్రపంచం వాళ్ళ భుజస్కంధాల మీదే నిలబడుందన్న విషయం మరిచిపోయి నోళ్ళు ఆ 'లేబరోళ్ళ' ముందు నిలబడడానికి క్కూడా అనర్హులే" అనుకున్నాను.**

లిచ్చి చేతులు కడిగేశాడు. కుటుంబం కోసం ప్రాణాలు విడిచిన మును స్వామికి పదేళ్ళ కొడుకు వున్నాడు. పద్మావతికి తల్లి వుంది. తండ్రి లేదు. కొడుకు మెకానిక్ షెడ్‌లో మోటారు సైకిళ్ళు బాగుచేసే పనిలో ట్రైనింగ్ పొందుతున్నాడు వాడికి అక్కడే టీ, భోజనం ఇచ్చి రోజుకు రెండు రూపా యిలు కూలీ ఇస్తారు. తల్లి నాలుగి ళ్ళలో పనిచేసి కొంత సంపాదిస్తుంది. పద్మావతికి నేను రెండు వందలు జీత మిస్తాము. ఈ ఆదాయంతో వాళ్ళు గొప్పగా బ్రతకలేరని నాకు తెలుసు. ఎప్పుడైనా ఐదో పదో అడిగినా అది తల్లికో, తనకో లేక తన కొడుకుకో, మందుకో మాకుకో అనీ తెలుసు

రోజుకి నాలుగు కేసెట్లు వి.సి. ఆర్‌.లో వేసుకోవడానికి నలభై రూపా యిలు ఖర్చు పెట్టినప్పుడు కష్టమనో, నష్టమనో అనిపించదు చాలామందికి. కానీ తమ కోసం పనిచేసే వాళ్ళు ఐదో, పదో అవసరానికి అడిగితే 'ఈ లేబర్స్ ఇంతే' వంటారు.

శాంతాదేవి మాటలను నేను పట్టిం చుకోలేదు. 'కొందరి తత్వమే అంత' అనుకున్నాను.

వుండగా వుండగా ఒకరోజు మా అపార్ట్‌మెంట్స్‌లో పెద్ద కలవరం లేచింది. అంతా గొడవ గొడవగా వుంది. జనం పైకీ క్రిందికీ హడావు డిగా పరుగెడుతున్నారు.

నేను కంగారుగా బయటికి వచ్చి 'ఏమైందని' అడిగాను.

'మునెమ్మకు నిప్పంటుకుందట.... శాంతమ్మను రక్షించబోయి...' అని ఎవరో సగం చెప్తూ వెళ్లిపోయారు. వెంటనే శాంతాదేవి ఇంటికి పరుగె ట్టాను. ఇంట్లో ఆవిడ చుట్టూ మా ఫ్లాట్‌లోని ముఖ్యమైన ఆడవాళ్లందరూ వున్నారు. ఆవిడ మత్తుగా పడుకుని వుంది. ఆమెకు పెద్దగా ఏమీ ఆయినట్టు అనిపించలేదు. వెంటనే 'మునెమ్మ ఎక్కడ?' అడిగాన్నేను.

'ఆస్పత్రికి తీసుకు వెళ్ళారు. కె.జె. ఆస్పత్రి' అన్నారు శాంతాదేవి చుట్టూ కూర్చున్న వాళ్ళు.

శాంతమ్మ గురించి రెండు ముక్కలు అడిగి తెలుసుకుని నా ఫ్లాట్‌కొచ్చేసరికి పద్మావతి బోరుమని ఏడుస్తూంది.

'ఏందుకలా ఏడుస్తావ్ పద్మా' అడి గాన్నేను పద్మావతి కళ్ళలోకి చూస్తూ.

"మునెమ్మ... పాపం... మా మునెమ్మ..." అంతకన్నా మరేమీ మాట్లాడలేకపోయింది.

"వాళ్లు 'లేబరోళ్ళు'. కానీ వాళ్ళలో వాళ్ళకు ఎంత ఐకమత్యం వుంది. ఎంత అభిమానం వుంది. ఈ సోకాల్డ్ ధనవంతులే మువ్వా—నేవా అని పోటీ పడుతూ, అహంకారంతో ఒకరినొకరు ద్వేషించుకుంటూ తిరుగుతారు" అను కున్నాను.

నా కళ్ళలో కూడా నీళ్ళు తిరిగాయి.

"ఏడవకు పద్మా! రా పోదాం. మునె మ్మను చూద్దాం" అంటూ క్రిందికి దిగి డ్రైవర్‌తో బండిని తీయమని పద్మావ తిని ఎక్కించుకొని ఆస్పత్రికి పోయాను.



కంగారు కంగారుగా లోపలికి పోయి మునెమ్మ గురించి అడిగాను. మొదట్లో ఆస్పత్రిలోని డాక్టర్లు, మిగతా అధి కారులు మునెమ్మను చూపించలేమని చెప్పారు. కానీ ప్రాధేయపడగా ప్రాధే యపడగా చివరికి నన్నూ పద్మావతిని మునెమ్మ వున్న ఇంటెన్సివ్ కేర్ యూని ట్‌కు తీసుకువెళ్ళారు.

అక్కడ మునెమ్మను చూడగానే నా చేతులూ కాళ్ళు చల్లబడిపో యాయి. కళ్ళు బైర్లు క్రమ్మాయి. ఒళ్ళు పూర్తిగా కాలిపోయి మసిబొగ్గులా వుంది మునెమ్మ. మొహం కూడా బాగా కమిలిపోయింది. కొన ఊపిరితో ఉంది. బాగా దగ్గరికి వెళ్ళి చూశాను. మునెమ్మ కళ్ళు గాజు ముత్యాల్లా వున్నాయి. నన్ను చూస్తూంది కానీ మాట్లాడలేని పరిస్థితి. అతి కష్టం మీద నా మనసును నేనే అదుపు చేసుకుని కాసేపు అక్కడే నిలబడ్డాను. మునెమ్మ కళ్ళలో నీళ్ళు... మరు క్షణం తల ప్రక్కకు వాలిపోయింది. మునెమ్మ మరి లేదు.

చూస్తుండగానే మరో వారం రోజులు గడిచాయి. శాంతాదేవింటికి వెళ్ళిన నాకు అక్కడ శాంతాదేవి, ఆమె భర్త కోపంగా మాట్లాడుతూ కనిపిం చారు.

"ఇవ్వడేమంటారు? మేమేమీ ఇవ్వ లేము. కావాలంటే రెండు వందల రూపాయిలిస్తాను. తీసుకువెళ్ళండి. దానికదే నా మీద పడి ఒళ్లు కాల్చుకు ఛస్తే నేనేం చెయ్యగలను" అంటున్న శాంతాదేవి నా కళ్ళకు రాక్షసిలా కని పించింది. 'ఈవిడ మనిషేనా' అనుకు న్నాను. నాకు పరిస్థితి అర్థమైంది.

వాళ్ళమ్మ చచ్చిపోయింది. ఏదైనా కాస్త సహాయం చెయ్యమని అడగడా నికి వచ్చారు పిల్లలు అంతే. కానీ ఆ మునెమ్మే తన ప్రాణాలను ఖాతరు చెయ్యకుండా శాంతాదేవిని రక్షించక పోతే ఈ శాంతాదేవి బ్రతికుండేదా? తనను కాపాడి తన కోసం చనిపోయిన వ్యక్తి పిల్లల కోసం కొంత సహాయం చెయ్యకూడదా ఈ మనిషి. ఎంత సేపూ 'ఈ లేబర్స్' అని తన అహాన్ని మాటల ద్వారా చూపించే ఈవిడ మంచితనాన్ని చేతల ద్వారా ఎందుకు చూపించకూడదు" అనుకున్నాను.

చివరకు ఆ పిల్లలు "అమ్మా! మేము డబ్బు ఇమ్మని అడగడానికి రాలేదు. ఆ అమ్మను ఇమ్మని అడగడానికీ రాలేదు. మీ ఇంట్లో మాకు పని ఇమ్మని అడుగు తున్నాం. అంతే. మాకు అమ్మానాన్నా లేరు. మా కడుపుకింత గంజి పోసే దారి చూపించండి" అన్నారు.

"ఈ లేబరోళ్ళింతే... ఎలాగైనా పన్లోకి దిగాలని పీక్కుతింటారు. అయినా మీరే అంతంత మాత్రం వున్నారు. ఇంటి చాకిరీ మీరేం చెయ్యగలరు. మీకే మేము చెయ్యాలి." అని విసు రుగా అంది శాంతాదేవి.

ఆ పిల్లలు దీనంగా అక్కడే రెండు క్షణాలు నిలబడ్డారు. తర్వాత "రారా! తమ్ముడూ పోదాం" అని తమ్ముడి చెయ్యి పట్టుకుని గిరుక్కున వెనక్కు తిరిగింది మునెమ్మ కూతురు.

తల్లిపోయి పదిరోజులు కాకపో యినా, కుటుంబ బాధ్యతను నెత్తి మీదికి వేసుకోదలచిన ఆ ఇద్దరు పిల్లలు మహాత్ముల్లా కనిపించారు నాకు. శాంతాదేవి అహం వాళ్ళ ఆత్మగౌరవం ముందు కుప్పగా కూలి పోయింది.

మెల్లగా మెట్లు దిగుతున్న వారి కేసి చూస్తూ 'వీళ్ళా 'లేబరోళ్ళు', కేవలం డబ్బున్న వాళ్ళందరూ యజమానులూ కారు, డబ్బులేని వాళ్ళు బీదవాళ్ళు కారు. వాళ్ళు చేసే పనులు చిన్నవే కావచ్చు. కానీ వాళ్ళు

చిన్నవాళ్ళు కారు. ఈ ప్రపంచం వాళ్ళ భుజస్కంధాల మీదే నిలబడుం దన్న విషయం మరిచిపోతే వాళ్ళు లేబ రోళ్ళ ముందు నిలబడడానికి కూడా అనర్హులే.' అనుకున్నాను.

మునెమ్మ కూతురు తమ్ముడి భుజం మీద చేయి వేసి లేబర్ కాలనీ అవ బడే మునిపల్లిలోకి వెళ్తూండడం నా బాల్కనీలోంచి చూశాను.

డబ్బు గల వారి సమాజంలో అమా నుషత్వానికి ప్రతీకగా నా మనసులో మెదిలింది శాంతాదేవి. ఆమెతో బాటూ బాకా వూదే మరికొందరు కూడా మెదిలారు.

కొంతకాలం క్రితం మునెమ్మ తన

కూతురు పెద్ద మనిషైనప్పుడు మా అపార్ట్‌మెంట్స్‌లోని కొందరిని పిలిచి తన బిడ్డను దీవించమని అడిగింది. కానీ వాళ్ళు మాత్రం"ఆ... దీనికి పని లేదు. ఆ లేబరోళ్ళ ఇళ్ళకు ఎవరు వెళ్తారు," ' అనుకుని నలుగురూ కలిసి నాలుగు పది రూపాయిలు వేసి ఇచ్చారు.

నా కెందుకో మునిపల్లి కాలనీకి వెళ్ళాలనిపించింది. పద్మావతిని తీసుకుని వెళ్ళాను. నన్ను చూడగానే మునెమ్మ మొహం కళకళలాడింది. తన వాళ్ళందరినీ పిలిచి ప్రధాన మంత్రికి పరిచయం చేసేలా నన్ను వాళ్ళకు పరిచయం చేసింది. అర్జెంటుగా ఎక్కడి నుంచో ఓ పాత కుర్చీ తెచ్చి కూర్చోమంది.

ఎవరో కాఫీ తెచ్చి ఇస్తే కళ్ళెర్రజేసి "ఛీ! ఛీ! 'అమ్మగారికి కూల్ డ్రింక్ ఇయ్యండి" అని ఐదు నిమిషాల్లో కూల్ డ్రింక్ తెప్పించింది. కళ్ళలో నీళ్ళు నింపుకుని "అమ్మగారూ! మేము లేబరోళ్ళం. మా కొంపలకు మీరు రారు అనుకున్నాను. కానీ... మీ రొచ్చినాక మీకు ఏం మర్యాదలు చెయ్యగలమా అనుంది – చమించండి... ఏదైనా సరింగ లేకుంటే" అంది మునెమ్మ.

కల్మషం లేని మనసుతో, లేని డాంబికాన్ని ప్రదర్శించకుండా నిజంగా తమ పరిస్థితిని వివరించిన మునెమ్మ మనస్సు స్ఫటికమంత స్వచ్ఛమైన దనుకున్నా.

"ఏం మునెమ్మా నువ్వు! మనుషుల్లో లేబర్లనీ యజమానులనీ ఎవరూ లేరు. అవి మనకు మనమే సృష్టించుకునేది. దేవుడు అందరినీ మనుషులుగానే సృష్టించాడు. మంచి మనసున్న ప్రతి మనిషి గొప్పవాడే" అన్నాను.

"ఏమోనమ్మా! మీ మాటలు కూడా నాకు అర్థం కావు" అంది మునెమ్మ.

"ఇంద! ఈ డబ్బు నీ కూతురికివ్వు." అంటూ రెండు వంద రూపాయిల నోట్లు మునెమ్మ చేతిలో వుంచాను. మునెమ్మ ఆ డబ్బును చూసి పొంగిపోలేదు.

"చూడండమ్మా! మా లేబరోళ్ళకు డబ్బులకన్నా మంచి మనుషులే ముఖ్యమమ్మా. మా ఎనకాతల ఇంత సొమ్ముంది అనుకునే దానికన్నా ఇంతమంది పెద్దోళ్ళుండారు అనుకుంటేనే మాకు బలం. తమరొచ్చినందుకే మాకు జన్మ తరించిందమ్మా – ఇయ్యెందుకమ్మా" అంది వినయంగా.

"ఫర్వాలేదుంచు" అని చెప్పి కాసేపు వుండి సెలవు తీసుకు వచ్చేశాను.

ఇంట్లో సోఫాలో కూర్చుని ఆలోచించాను. 'మనం లేబర్ కాలనీకి వెళ్తే అంత అభిమానం, ఆదరణ చూపించిన వాళ్ళే మన ఇళ్ళకు, మన పనులు చేసి పెట్టడానికి వస్తే మనం కనీసం ఒక చిరునవ్వు కూడా సాధించకుండా ఆజ్ఞాపించేలా పనులు పురమాయిస్తాం. అక్కడ మానవత్వం కించుత్తు మాయమవుతుంది. అదెందుకనీ? వాళ్ళ అవసరం మనకు లేదా? వుంది. మరి వాళ్ళనెందుకు ఆదరణతో చూడము? మన అవసరం కూడా వాళ్ళకుంది – అయినా వాళ్ళు మనల్ని ఎంతో గౌరవంగా చూస్తారు. ఎందుకు?

ఈ ప్రశ్నలు నాలో ఉదయించాయి. చివరకు నాకే ఈ తేడాకు కారణం ఏమిటో దొరికింది.

"లేబరోళ్ళు డబ్బున్న వాళ్ళ కన్నా, కాస్త సంస్కారం ఎక్కువగా వున్న వాళ్ళు. వారి పేదరికాన్ని ఆసరాగా తీసుకుని, వారు చేస్తున్న పనులను చులకనగా చూస్తూ వాళ్ళని చులకనగా చూస్తున్నారు" అనేదే ఆ కారణం.

బాగా చీకటి పడింది. బాల్కనీ లోంచి చూశాను.

వీధి దీపం వెలుతురులో మునెమ్మ గుడిసె వాకిట్లో అక్క ఒడిలో తలపెట్టుకుని పడుకున్నాడు తమ్ముడు.

"లేబరోళ్ళు .లేకుంటే ఈ ప్రపంచం వుంటుందా..." అనిపించింది నాకు.


వాస్తు సలహాలతో విసిగి పోతున్నారా?
సిద్ధాంతులతో ఏమాత్రము పనిలేదు

నభూతో నభవిష్యత్

వాస్తవాలు తెలుసు కోవాలనుకుంటున్నారా?
సందేహాలకు ఏమాత్రము తావులేదు

చూడగనే సిద్ధాంతు లవుతారు

పఠనతో పండితు లవుతారు

శాంతి సుఖ జీవన మునకు శాస్త్రీయ నిర్మాణములకు

ప్రతి వారు చదువ వలసినది - ప్రతి యింటా ఉండవలసినది

నేటి వరకు
వెలుగుకురాని అనేక శాస్త్ర బద్ధ వాస్తు సత్యాలను
వెలికితీసి, ప్రతి సమస్యకు ప్రకృతిపర వర్ణనలతో అతి సామాన్యులకు కూడా
అర్థమగు రీతిన సందర్భాను సారముగా సముచిత వివరణలిస్తూ స్థలములు, ఇండ్లు, వ్యాపార
సంస్థలు, పరిశ్రమలు మరియు ఇతర అన్నిరకముల నిర్మాణములలో ఉన్న దోషములను
సిద్ధాంతులతో పనిలేకుండగనే ఎవరికి వారే స్వయముగా తెలుసుకొని సరిచేసు కొనుటకు
శ్రీ శ్రీ శ్రీ భగవత్ కృపచే శ్రీ పులిపాటి వెంకయ్య గారిచే అతి సుందర మనోహరముగా
రూపకల్పన చేయబడిన అమూల్యమైన ఏకైక వాస్తవ వాస్తుశాస్త్ర పుస్తక గ్రంథ రాజము.

శాస్త్రీయ నిర్మాణాలు

సిరి సంపదలకు సోపానాలు

# శ్రీధర వాస్తు జ్ఞాన గీత

అన్ని పుస్తక షాపులలో లభించును లేదా శ్రీధర వాస్తు పబ్లికేషన్స్, అధ్యాపకనగర్, సెయింట్ జోసఫ్ స్కూలు ఎదురుగా, ఖమ్మం-507 003. గ్రామ్స్ : పులిపాటి ✆ : 28078, 23771. వెల : 69/-

Sivasri Offset Kmm. Ph : 23976